
ఏం మనుష్యులు!
A.

పద్మ వారిమధ్యలో కూర్చుంది. ఎదురుగా గుమ్మంలో నించున్న భర్తకేసి చూసి అర నిమిషం కళ్ళు మూసుకుంది. ఆ తరవాత ఆమె దృష్టి ఫ్లారీ మీదికి మళ్ళింది. ఫ్లారీ ధైర్యం చెబుతున్నదానిలా తల ఆడించింది.

అందరు శ్రుతి కలుపుకున్నారు. మైక్ దూరం చేసి పద్మ ఒక్కమాటు ఆరోహణావరోహణలు చేస్తూ కంఠం సవరించుకుంది. ఆవాద్యబృందం, ఎదురుగా ఉన్న ప్రియభర్త, స్నేహితురాళ్ల హృదయంలోని సంశయాన్ని పోగొట్టింది. తనపై తనకు నమ్మకం కలిగింది. ఆనమ్మకం ఆమె కంఠాన్ని మృదుమధురంగా ఆలాపించజేసింది.

పద్మ కళ్ళు మూసుకుంది. వాళ్లకు దూరంగా ఎక్కడికో వెళ్లిపోయింది. అదో లోకంలో విహరిస్తూ అప్రయత్నంగా "వాతాపి గణ పతిం భజే" ప్రారంభించింది. ఫ్లారీ వాళ్లకు సైగచేసింది. మైక్ దగ్గిరగా జరిపారు. ఒక్కసారి ఆమె పాట ఆభవనంలో వ్యాపించింది. కబుర్లలో మునిగి సిగరెట్లు తాగుతూ పరాకుగా ఉన్న అతిథులు ఒక్కసారి స్తబ్ధులై మరుక్షణంలో తలలు ఆడిస్తూ తాళం వెయ్యటం ప్రారంభించారు.

"ఆమె రాలేదన్నారుగా?"

"వచ్చిందేమో?"

"ఇం కెవరైనా పాడుతున్నారా?"

"ఇంత చక్కని కంఠం ఆమెకు తప్ప ఇంకెవరికీ ఉండదు." ఓ పెద్దమనిషి నిష్కర్షగా చెప్పేశాడు.

"అయితే వేదిక ఇక్కడ కదా, లోపల ఎందుకు పాడుతూంది?"

"ప్రయాణం చేసింది కదూ, పరాపరి ప్రారంభించిందేమో!"

శ్రోతలు రకరకాలుగా చెప్పుకుంటున్నారు.

కొంతసేపటికి నిజం తెలిసింది. "క్లర్క్ రాజశేఖరం లేడూ? అతని పెళ్లామట. బాగానే పాడుతూంది."

"ఎవరో క్లర్క్ భార్యట! ఆమె రాలేదని ఈమెచేత పాడిస్తున్నారు."

ఆఫ్టరాల్ రాజశేఖరం భార్యేకదా అని నిర్లక్ష్యంగా మాట్లాడినవారు లేకపోలేదు.

"ఆమె రాకపోయేసరికి తగుదునమ్మా అని వచ్చి పాడుతూంది. ఎంతైనా ఆమెకు ఆమే సాటి. ఏదో పాట నాకూ వచ్చని పాడేస్తూంది."

రాజశేఖరం అంటే ఎవరో తెలియనివాళ్ళు మాత్రం ఆమె పాట మెచ్చుకుంటున్నారు.

"నిరాశతో వెళ్లకుండా ఏదో ఇంపుగా వినిపిస్తూంది" అంటూ బుర్ర ఆడించినవారు ఉన్నారు.

పద్మ కివేం తెలియవు. రెండు త్యాగరాజ కీర్తనలు పాడింది. రెండు భావగీతాలు, రెండు దేశభక్తి గేయాలు రెండు మీరాబాయి భజనలు పాడి మంగళహారతి ఎత్తుకుంది.

ఆమె పాట వినాలనీ, ఇంకా పాడించాలనీ ఉన్నా ఎవ్వరు ఏమీ మాట్లాడలేదు. పద్మకు కూడా ఇక పాడాలని లేదు. గంటకుపైగా పాడింది.

ఆమె పాట చాలించింది. వాద్యాలు పలకటం మానేశాయి. బయట శ్రోతలు చప్పట్లు కొట్టారు.

అసలు గాయని వస్తే చదివించటానికి పెట్టిన చీర, రవికె, మాటపదహార్లు పద్మ పాట ప్రారంభించిన వెంటనే పార్వతమ్మగారు లోపలికి తీసుకువెళ్లారు.

వాద్యగాళ్లకు ప్రతిఫలాలు చదివించారు. ఒక్కొక్క శాలువా బహూకరించారు. కానీ, పద్మకు ఏమీ ఇవ్వలేదు. వారిస్తారు, తను పుచ్చుకోవాలిఅన్న ఆలోచనే ఆమెకు రాలేదు.

ఫ్లారెన్స్ మాత్రం అంతా గమనిస్తూ విస్తుపోయింది.

పద్మకు ఏమ్మైనా ఇవ్వనప్పుట్లు అతను — అంటే శేఖరం బాస్ చెయ్యి చాపితే పార్వతమ్మగారు, "ఇక అందరికీ ఇచ్చి వేశారు. మీరు వెళ్లవచ్చు" అంది. అతను కిక్కురుమనకుండా వెళ్లిపోయాడు.

అక్కడివారి కిదేమీ వింతగా లేదు. "ఆఁ, వాళ్లాఫీసులో పనిచేసే గుమాస్తా పెళ్లాంట. ఏదో నాలుగు పాటలు పాడింది. ఆ భాగ్యానికే చదివింపులా?" అని కూడా అనుకున్నారు.

ఆ ఊపున ఫ్లారెన్స్ పద్మకు ఏమ్మైనా చదివించాలనుకుంది. కానీ, పద్మ వద్దు అన్నట్లు చూసి వారించింది. 'ఏం మనుష్యులు' అనుకుని ఊరుకుం దామె.

"ఇలాంటి వా రనుకోలేదు, పద్మా. నన్ను క్షమించు!" అం దామె.

పద్మ ఆప్యాయంగా ఆమె చెయ్యి మృదువుగా నొక్కింది.

ఫ్లారెన్స్ వెళ్లటానికి లేచింది. ఆమె కింది వారంతా లేచి నించుని నమస్కరించి గేటు వరకు సాగనంపారు. పద్మ కూచున్నచోటు వదల్లేదు.

ఆ సందడిలో భర్త రాక గమనించి బయటికి వెళ్లింది. అందరి కళ్ళు తనమీదే ఉన్నట్లు గమనించింది. పార్వతమ్మగారితో చెప్పి ఇవతలికి వచ్చింది. శేఖరం బాస్ మామూలుగానే వీడ్కో లిచ్చారు. రిక్షా ఎక్కగానే శేఖరం భార్య నడుం చుట్టూ చెయ్యివేసి మృదువుగా అన్నాడు: "నువ్వు పాడబోతున్నావనగానే నాకు చాలా భయం వేసింది, పద్మా! కానీ, శ్రోతలు ఉత్కంఠ తో విన్నారు. తృప్తిగా వెళ్లారు. కొందరు ఈర్ష్యతో ఏదో వాగా రనుకో. మీ ఆడవాళ్లేమన్నారు?"

పద్మ తనకు తెలిసిన విషయాలన్నీ చెప్పింది.

"ఏం చదివించారు?" అని అడిగారు ఆమెను ఇరుగు పొరుగువారు. శేఖరం చెప్పాడు: "మా క్లర్క్ భార్యే కదండీ! నిదానంగా ఏదో చదివించాలి అం దా మహాతల్లి."

పద్మ మెల్లిగా నిట్టూర్చింది. 'ఏం మనుష్యులో!' అనుకున్నా రిద్దరూ.

• • •

వారం రోజులు గడిచిపోయాయి.

పద్మ సాయంత్రం ఇద్దరు పిల్లలకు ట్యూషన్ చెబుతూ కూర్చుంది. గుమ్మంలో కారు ఆగితే గబ గబా తలుపు తెరిచాడు శేఖర్. ఆ వచ్చే వ్యక్తిని చూసి నిర్ఘాంతపోయాడు.

ఫ్లారీ చీర కట్టుకుని, రెండు జడ అల్లుకుని చేతిలో చిన్న పాకెట్ తీసుకుని వస్తూంది.


అతను నమస్కరించి, "పద్మా" అని పిలిచాడు.

పద్మ వస్తూనే ఫ్లారీని చూసి ఎంతో పొంగిపోయింది.

"అడ్రసు ఇవ్వలేదు, ఎలా వస్తావో అనుకున్నాను. మనసుంటే మార్గం. మావారు క్లర్క్ రాజశేఖరం." మెల్లిగా అంది.








అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక
ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

రక్తంలోని దోషాలే
చర్మవ్యాధులకు మూలం






చర్మవ్యాధులనుంచి విముక్తికి మీకు సమగ్రమైన చికిత్స అవసరము.
● గ్రంధులను పరిరక్షిస్తూ క్రిములను సంహరించాలి
● లోపల రక్తాన్ని శుభ్రపరిచి, గ్రంధులను పునరుజ్జీవింపజేయాలి
ఈ లక్ష్యంతోనే డాక్టర్ రిచ్‌లెస్ తయారుచేసిన మూడు ప్రక్రియలు ఇప్పుడు ప్రపంచ ఖ్యాతి నొందినవి.
**రిచ్‌లెస్ బ్లడ్ ప్యూరిఫైయర్:** అనేక చర్మవ్యాధులు ఎగ్జిమా, చెమటకాయలు, మొటిమలు, తామర, శోభి మున్నగు వాటికి వ్యాధిని తొలగించే మందు. మీ రక్తాన్ని శుభ్రపరిచి, ఆరోగ్య ప్రదం చేస్తుంది.
**గల్లాస్ ఆయిట్‌మెంట్:** ఎగ్జిమా నీళ్లు కారుతూ వున్నపుడు, గాయాలు, పుండ్లు మొదలైన వాటికి శక్తిమంతమైన యాంటి సెప్టిక్.
**రిచ్‌లెస్ లాక్సాటివ్:** మలబద్ధకం నివారించి, ఆహారం అరుగుదలను పెంచి, తద్వారా రక్తాన్ని శుభ్రపరుస్తుంది.

# రిచ్‌లెస్
## బ్లడ్ ప్యూరిఫైయర్

మందుషాపులందరివద్ద, స్టోరులలోను లభ్యం కాగలదు. వివరాలు తెలిపే ఉచిత కరపత్రాన్ని అడిగి తీసికోండి. ఏజెంట్లు లేనిచోట్ల ఏజెంట్లు కావాలి:
ఈ కింది విలాసానికి వ్రాయండి:
ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు
మహేశ్వరి జనరల్ స్టోర్స్
19/35, పెద్ద బజారు, కోయంబత్తూరు-1
EP-MG 2 TEL

# ఏం మనుష్యులు!

"నాకు తెలుసు. ఇంటిపేరులా ఆ ముక్కెందుకు?" అంది కుర్చీలో కూర్చుంటూ.

"పార్టీలో చూశావుగా? అది గుర్తువచ్చి హాస్యంగా అన్నాను."

శేఖరం డాబామీదికి జారుకున్నాడు.

"పద్మా! నువ్వెందుకు చదువుకోలేదు?"

"బి. ఏ. దాకా చదివానండీ, అమ్మగారూ!"

"అబ్బ. నేను ఎమ్. ఏ. సంగతి అడుగుతా."

"చెప్పాగా, డబ్బు లేదని. బి. ఏ. కాబట్టే బి. ఏ. భర్త దొరికాడు. ఎమ్.ఏ.అయితే ఎమ్. ఏ.భర్త నుతేవాలి. తేవటానికి కనీసం ఏడెనిమిది వేలు కావాలి. ఇప్పుడు నాలుగుతో సరిపోయింది.అందుకని..." పద్మ నవ్వు ముఖం గంభీరమైంది. తన కుర్చీ ఫ్లారీకి దగ్గరగా జరుపుకుని అరమోడ్పు కన్నులతో ఆమెకేసి చూస్తూ మెల్లిగా ఉద్రేకంతో అంది: "ఆయన చాలా మంచి వారు. నేనంటే ఎంత...ఎంత ప్రేమ అను కున్నావు!"

ఫ్లారీ ముఖం ప్రఫుల్లమైంది. పద్మభుజం మీద తన చెయ్యి వేసిమృదువుగా అంది: "ఎమ్. ఏ. చదివుంటే మిస్టర్ శేఖర్ దొరికేవారు కారు. ఔనా!"

"ఆఁ" అంది మత్తుగా.

"నాకు చాలా సంతోషం, పద్మా! కానీ...నీ విలా బీదగా ఉంటే నా కేదోలా ఉంది. అంతే. వస్తాను."

"అప్పుడే?" అంది ఆత్రంతో.

"చాలా పను లున్నాయి. ఎల్లుండి ఆఫీసులో పనిచేసేవాళ్ల భార్య లందరికీ పార్టీ ఉంది. సాయంత్రం ఆరు గంటలకు. తప్పక రా."

"ఏమిటి విశేషం?"

"ఏమీ లేదు. గెట్‌టు గెదర్. అంతే. వస్తా.మిస్టర్ శేఖర్‌తో చెప్పు."

"ఎన్నాళ్లకోవచ్చావు! కాఫీ అయినా..."

"ఇంకోసారి. నీ దగ్గర కూచుంటే పనులైనట్టే."

ఫ్లారీ గబగబా వెళ్లిపోయింది.

ఎల్లుండి రానే వచ్చింది.

పద్మ ఒంటరిగా వెళ్లింది. ఫ్లారీ ఎదురేగలేదు. బిక్కుబిక్కుమంటూ వెళ్లింది. ఎవరో ఒక పెద్దావిడతో మాట్లాడుతూంది. పద్మను చూసి చిరునవ్వు నవ్వింది. అంతే.

పద్మ ఒక కుర్చీలో కూర్చుంది. టీపాయ్ మీది పుస్తకాలు తిరగేస్తూంది. ఏమీ తోచటం లేదు. సరిగ్గా ఆరు గంటలకు వచ్చినా బావుండేది. అర్ధగంట ముందుగా వచ్చింది ఫ్లారీతో ఏదైనా మాట్లాడవచ్చని. కానీ,ఫ్లారీకి తన ఉనికిపట్టినట్లు లేదు. అందరూ వచ్చారు. పిల్లా పీచూతోసహా వచ్చారు. అందరు పాతవాళ్ళు. ఒకరి కొకరు తెలుసు. పద్మ ఒంటరిదైంది. పార్వతమ్మగారు మాత్రం, "బాగున్నావా?" అని ఏకవచనంతో సంబో ధించి పలకరించింది.

పద్మకు వింతగా ఉంది. ఫ్లారీ ప్రవర్తనకు ఆశ్చర్య పోతూంది. చాలామంది కార్లలో దిగారు. దాదాపు అందరు ఆఫీసులో పని చేసే ఉద్యోగస్థుల భార్యలే. ఒకరిద్దరు పద్మను పలకరించారు.

తినటం, తాగటం పూర్తి అయింది. అక్కడ కూర్చోటానికి ఆమెకు అయిష్టంగా ఉంది కానీ, సభ్యత కోసం ఊరుకుంది. బహుశః ఫ్లారీ తనకు తెలియకపోతే ఇలాగే కూర్చోవలసి వచ్చేది. అలాగే అనుకుని తన్ను తాను సమాధానపరుచుకుంది. ఎవరి తాహతుకు తగ్గ జట్టులోవాళ్లు ఉన్నారు. పద్మ రాజడివిబట్టి చూస్తే ఒక జట్టులో చేరాలి. కానీ, ఆమె చదువుకున్నది. ఇళ్లు, సంసారాలు, చీరలు, నగలు—వీటి గురించిన సంభాషణల కంటే మిగతా అంశాలపై ఆమెకు ఎక్కువ శ్రద్ధ. ప్రస్తుత రాజకీయాలు, ఇందిరాగాంధీ విదేశ పర్యటన, స్త్రీల సమస్యలు, కుటుంబ నియంత్రణం, సంగీతం, నవలలపై విచర్చలోనైనా పాల్గొనే శక్తి, అంత వివేకము ఆమెకు ఉన్నాయి. కానీ, ఆమె తాహ తెంత? నేనూ ఉన్నాను అంటూ ఆ గొప్పవారి మధ్యలో తను కూర్చోటానికి తనకేముంది? పద్మ నిస్పృహతో కూర్చుంది. అసంతృప్తితో, నిరాశతో కూడిన మనస్సుకు కళ్లెం వేసింది. తాను మౌనంగా కూర్చోకూడదు. ఏదో ఎవరితోనో మాట్లాడాలి. లేకపోతే మనుష్యులు ఇంకా తనను విమర్శిస్తారు.

ఒక జట్టుతో కలిసి మాట్లాడాలని ప్రయత్నించింది. కానీ, వాళ్లెవరు ఈమెను ప్రోత్సహించలేదు. ఆమెతో మాట్లాడి సంభాషణలు సాగనివ్వాలని ఎవరికి తోచలేదు. పైగా, ఈమెను పానకంలో పుడకలా భావించారు.

'అబ్బో, చదువుకుందిట బి. ఎ. వరకు! బాగా పాడుతుందిట! డైరెక్టర్ పెళ్లాంతో ఒకటే నవ్వులూ, కబుర్లూనట. ఏదో తగ్గుస్థాయిలో ఉన్నవాళ్లం, అంతంత వారితోనే కలవాలికానీ పైవాళ్లతో స్నేహం నిప్పుతో చెలగాటం' అనుకున్నారు.

ఆ మాటలన్నీ పద్మ వినలేదుకానీ, తనంటే అందరికి ఏదోవిధమైన హేయభావం ఉందని మాత్రం గ్రహించింది. తను చేసినతప్పేమిటో తనకే తెలియదు.

అంతమందిలోను పద్మ రూపం ప్రత్యేకంగా ఉంది. ఆమె అత్యంత రూపవతి. ఫ్లారీ రంగు గులాబీ రంగు. అందంగానే ఉంటుంది. కానీ, పద్మది క్లాసిక్ బ్యూటీ. వికసిత పద్మంలా లావణ్యం ఒలకబోసే సుందరమైన మూర్తి అది.

ఎలాగో ఓ లాగు గంటసేపు కూర్చుంది. ఫ్లారీ పెద్దవాళ్లతో, తన పరిసమానులతో లేక, చిన్నా కొద్దిగా చిన్నవాళ్లతో వచ్చీరాని తెలుగు మాట్లాడుతూ కబుర్లు చెబుతూంది. వాళ్లు కూడా వచ్చీరాని ఇంగ్లీషులో సంభాషిస్తున్నారు.

పద్మను తీసుకుని వెళ్లటానికి రాజశేఖరం వచ్చాడు.

అతన్ని చూసి పద్మ లేచినించుంది. ఎంతోసేపటికి కాని ఫ్లారీ ఇటు తిరగలేదు. చిరుగా నవ్వి, "అప్పుడే వెళతావా?" అంది.

"ఔను. తను వచ్చారు. చాలా థాంక్స్" అంది చేతులు జోడించి సరదాగా. ఫ్లారీ, "ఓ, డోంట్ మెన్షన్" అని అటువైపు తిరిగింది. పద్మ రిక్షాలో ఎక్కి కూర్చుంది. ఫ్లారీ ఎంత త్వరగా మారిపోయిందో! అది సహజమే. తనలో ఏం తప్పులేదు. పోనీ ఇకపై తను జాగ్రత్తగా ఉంటే సరిపోతుంది.

ఇల్లు చేరిన తరవాత భార్య పరధ్యానంగా ఉంటే అతను సహించలేకపోయాడు. ఆమె తప్పుకోచూసింది కానీ అతను గుచ్చిగుచ్చి ప్రశ్నించాడు.



తియ్యని తలపులు చిత్రం—ఆర్. సిద్ధిరాం (సికిందరాబాదు)

అంతకంత కెక్కువవుతుంది గృహిణులు
ఆనందంగా వంటచేసుకునేందుకు
కాల్ గాస్ వాడుతున్నారు





కాల్‌గాస్‌ను వంటింట్లో పెట్టుకు వంటపని
ఎంత ఆనందంగా ఉండగలదో తెలుసుకోనండి.
కాల్ గాస్ ఉపయోగించడం తేలిక...క్షణంలో
వెలుగుతుంది...తక్షణమే వేడినిచ్చి మీ
వంట కాలాన్ని గంటలకొద్దీ తగ్గిస్తుంది...ఇది
పొదుపు అయినదికూడా...కాల్ గాస్ శుభ్రమై
నది...మసి ఉండదు...పొగరాదు...ఉడుకున్నవి
తోముకోటం ఉండదు.

కాల్ గాస్ భద్రమైనది

కాల్ గాస్ మీకు భద్రమైన ఉక్కు సిలిండర్లలో
ప్రత్యేకమైన కాపుదల టోపీలతో చేరుతుంది.
ఇవి లీకేజిని, తప్పువాడకాన్ని లేకుండా చేస్తాయి.
ఇంటిదగ్గర ఇన్స్టాలేషన్
సౌకర్యం ఉంది

A CALTEX PRODUCT

సోల్ డిస్ట్రిబ్యూటర్ : ఈస్ట్ కోస్ట్ గాస్ కంపెనీ
48/9/5,కో—ఆపరేటివ్ కాలనీ, ద్వారకానగర్, విశాఖపట్నం—4. ఫోన్ : 3516.
కనమెరా ఎనెక్స్, మౌంట్‌రోడ్డు, మద్రాసు—2. ఫోన్ : 83428.
ఏజెంట్లు ఉన్నచోట్లు: విశాఖపట్నం • మద్రాసు • విజయవాడ • కాకినాడ • ఏలూరు
గుంటూరు • కటక్ • రాజమండ్రి • నెల్లూరు • గూడూరు (నెల్లూరు జిల్లా) • తిరుపతి
బరంపురం • సికొల్లు • విజయనగరం • మచిలీపట్నం • కాట్పాడి • సేలం • పుదుచ్చేరి
ఒంగోలు • దుర్గ్ • వరంగల్ • కాంచీపురం • భువనేశ్వర్.

# ఏం మనుష్యులు!

పద్మ జరిగినదంతా విశదపరిచింది.

ఆమెను హృదయానికి హత్తుకుని ఆప్యాయంగా నిమురుతూ అన్నాడు: "చదువుకునేరోజుల్లో స్నేహం అలాగే ఉండా లనుకోకు, పద్మా! ఇప్పుడామె పెద్ద ఆఫీసరు భార్య. నువ్వు ఒక క్లర్కు భార్యవు. ఆఫీసు లన్నింటికీ అతను పెద్ద. నేనో, ఒక చిన్న ఉద్యోగస్థుణ్ణి మాత్రమే. మీ ఇద్దరి మధ్య తారతమ్యం ఎక్కడ ఎక్కడ, నాగలోక మెక్కడ? అనవలసి వస్తుంది. నిన్న మన ఇంటికి వచ్చి చూశాక మనం ఎంత పేదవాళ్లమో, తనకన్నా నువ్వు ఎంత తక్కువ స్థితిలో ఉన్నావో చూసింది. ఒకవేళ తగిన మర్యాద జరగలేదని నొచ్చుకున్నారేమో! నువ్వు మాత్రం బాధపడకు. ఆ నాటి మీ స్నేహాన్ని మాత్రమే గుర్తుంచుకో. ఈమెను కేవలం మా డైరెక్టర్ భార్యగా గుర్తుంచుకో. అంతే. ఇది ప్రపంచం, పద్మా! మంచి జరుగుతుంది, ఒకరి వల్ల లాభం పొందవచ్చు నన్న ఆశలు అడియాసలై పోతాయి. ఇంకో విషయం కూడా గుర్తుంచుకో. నువ్వు నా విషయం మాట్లాడి పెద్ద ఉద్యోగాన్ని ఇమ్మని ఆమెను కోరవచ్చుకదా! అందుకనే ముందు జాగ్రత్తపడి నిన్ను కాస్త దూరంగా ఉంచిందేమో!"

పద్మ మౌనంగా విన్నది. దీర్ఘంగా నిట్టూర్చి నిద్ర పోయింది.

దినాలు నిర్విరామంగా సాగిపోతున్నాయి. మరి పద్మ ఫ్లారీని కలవలేదు. ఫ్లారీ పద్మను చూడటానికి రాలేద. కబురైనా పంపలేదు. ఇంకో నెలరోజులు మాత్రం వాళ్లీ ఊళ్లో ఉంటారు. ఫ్లారీని కలుసుకోవాలని, ఎన్నో కబుర్లు చెప్పుకోవాలని, వాళ్ల స్నేహితులందర్ని గూర్చి మాట్లాడుకోవాలని పద్మ తహతహలాడేదిగానీ, తన భర్త విషయం ఆమెతో చెప్పి, డైరెక్టర్‌తో చెప్పమని అడగాలన్న ఆలోచన రానేలేదు!

వారంరోజులు ఇట్టే గడిచిపోయాయి. పద్మకు ఆరాటం కొంతవరకు తగ్గిందనే చెప్పాలి.

ఆరోజు భర్తకు తలుపు తీసి, అతణ్ణి చూచి నివ్వెరపోయింది. రాజశేఖరం మతిపోయినవాడిలా అడుగులో అడుగులేస్తూ వచ్చి కుర్చీలో కూలబడ్డాడు. పద్మ ఆత్రంగా అతని కళ్లలోకి చూచింది. తలనొప్పి ఏమోనని నుదురు పట్టి చూచింది.

శేఖరం గభాలున ఆమె చేతిని గట్టిగా పట్టుకున్నాడు. "పద్మా, విను. ఈవేళ మా బ్రాంచ్ తనిఖీ అయింది. మానేజర్ బోలెడన్ని తప్పులెత్తి చూపించాడు. అలా వ్రాయమని అతనే నాకు ముందు చెప్పాడు. డైరెక్టర్ వస్తున్నాడని తప్పంతా నామీద తోసి, వన్నాక పనికి రానివాడికింద జమచేసి మాట్లాడాడు. అంతా అయిపోయిన తరవాత నన్ను ప్రత్యేకంగా పిలిపించి రాజీనామా ఇవ్వమన్నాడు. నాకై నేనుగా రాజీనామా ఇస్తే నన్నేం చెయ్యరట. కాదంటే నామీదకేసు ఖాయమట... ఏం చెయ్యను? రేపు రాజీనామా పంపుతానన్నాను..."

ఆమె ఎదలో ముఖం దాచుకున్నాడు శేఖరం. పద్మ స్తంభించిపోయింది! కలలోనైనా ఊహించనిది జరుగుతూంటే మొదట నమ్మలేకపోయింది. కానీ భర్త

హృదయావేదన, ఆమె కళ్లలో ప్రస్ఫుటమైన విస్మయం గుర్తించి నిజమే అనుకుంది. క్షణంలో తోచక శిలా ప్రతిమ అయింది. భర్త ఉత్తరం లోకి వేళ్లు దూర్చి తీస్తూంది. అంతే గాని నోట మాట రాలేదు.

"పద్మా, ఏం చెయ్యను? ఏం చేద్దాం? ఫ్లారెన్స్ గారి దగ్గరికి..." పద్మ చటుకున, "వద్దు వద్దు. మీ మానేజర్ మీ మీద ఏమేమి చెప్పారో, మనమా! అదంతా నమ్మి మిమ్మల్ని రాజీనామా ఇవ్వమని అని ఉంటారు... కావా? మొన్ననే మీరు చెప్పారు. ఏదో వేరే ప్రయత్నాలు చేద్దాం. నే నేవాడైనా పనిలో ప్రవేశిస్తాను. మీరు బాధపడకండి" అంది కన్నీరు తుడుచుకుంటూ.

పద్మకు భర్తకు కాఫీ ఇవ్వాలని తోచలేదు. ఒకరి నొకరు పట్టుకుని ధైర్యం పొందుతున్నారు. ఎంతో సేపటికి పద్మకు తెలివి వచ్చింది. "అరే....కాఫీ ఇవ్వను కాదు. పదండి" అని భర్తను లేపింది. అతను స్నానంచేసి ఇవతలికి వచ్చాడు. పద్మ కాఫీగ్లాసు అందించి ఆ గదిలంతా సర్దింది. ట్యూషన్‌కు పిల్లలు వచ్చేవేళ అయింది. శేఖరం డాబామీదికి వెళ్లాడు.

అతడు ఒంటరిగా కూర్చుని బాధపడుతున్నాడు. ఉద్యోగం లేకుండా ఎన్ని కష్టాలనుభవించాలో అవన్నీ ఒక్కొక్క రంపమై హృదయాన్ని పరపర కోసేస్తున్నాయి.

ట్యూషను ముగించేసరికి ఏడుగంటలైంది. వంట చేసి భర్తను పిలవటానికి మెట్లెక్కుతూంది.

ఎవరో తలుపు తట్టారు...సగం మెట్లపైనించే భర్తను కేకేసి కిందికి వచ్చి తలుపు తీసింది.

ఎదురుగా ఫ్లారీ నించుని ఉంది. ప్లెయిన్ జార్జెట్ తెల్లచీర కట్టి నల్ల సిల్కుబ్లౌజ్ వేసుకుంది. మెడలో, నల్లరిబ్బనుకు కట్టిన పెద్ద ముత్యాల పతకం వేలాడుతూంది. జుత్తు బాగా పైకెత్తి ముడివేసి సన్నజాజిపూల తురుముకుంది. పద్మ ఫ్లారీని చూచి ఆశ్చర్యానందంతో ఉక్కిరిబిక్కిరైంది.

"ఎందుకలా గుడ్లప్పగించి చూస్తావు? అడ్డంలే" అంటూ తోసుకుని లోపలికి వచ్చింది. మరి కాసేపటికి ఆమె భర్త ఆర్థర్ లోపలికి వచ్చాడు. పద్మ అతనికి నమస్కరించి కుర్చీలో కూర్చుండజేసేసరికి ఆమె భర్త వచ్చాడు.

కుశల ప్రశ్నలయినాయి. పద్మ నోట్లో వెలక్కాయ పడింది. ఏమని ప్రారంభించాలి? ఫ్లారీ ఏమనుకుంటుంది? తమ స్నేహాన్ని తప్పుగా ఉపయోగించుకోటం లేదు కదా?

పద్మకేసి చిరునవ్వుతో చూస్తూ అంది: "వచ్చే వారం వెళ్లిపోవాలి. చెప్పి పోదామని వచ్చాము."

"ఈ రాత్రికి వచ్చారు. ఇవ్వాళ కనీసం లైంజూస్ అయినా తాగి వెళ్లాలి."

"ఎందుకు, పద్మా! ఇంకోసారి వచ్చి ఓ రెండువారాలైనా మీ ఇంట్లో మకాం వెయ్యకపోతే అప్పుడడుగు... అన్నట్లు..." ఆమె తటపటాయిస్తూ భర్తకేసి చూచింది. వాళ్లిద్దరు రాజకీయాల్లో పడి కొట్టుకుంటున్నారు! అయినా ఫ్లారీని గమనించి తల పంకించారు. ఫ్లారీ మొదలుపెట్టింది—"అన్నట్లు....మిస్టర్ శేఖరం రాన్ని రిజైన్ చేయమన్నారుట?..."

పద్మ గుండెలు దడదడ కొట్టుకున్నాయి. ఫ్లారీ హాండ్‌బాగ్ జిప్‌తో ఆడుతూ అంది: "ఔనట....రేపే ఇద్దామనుకుంటున్నారు."

"మరైతే ఎలా?"

'ఆ ప్రశ్న నన్ను వేస్తున్నావా' అన్నట్లు పద్మ చూచింది. ఆమె చూపుల్లో గూడుకట్టిన వ్యథ గమనించినట్లు లేదామె.

'ఔను...ఈమె తన గొప్పతనాన్ని చాటడానికి, తన లేమిని వేలెత్తి చూపి పరిహసించటానికి వచ్చింది. తను బైటపడిపోకూడదు.'

"మరో ఉద్యోగం దొరికే లోపల నేనే ఎక్కడైనా టీచర్‌గా చేరాలి....ఈ రెండు గదుల ఇల్లు మార్చి ఒక్కగదికి మారాలి. మరో రెండు ట్యూషన్స్ తీసుకోవాలి అని అనుకున్నాను.... ఏదీ....ఇంకా ఏదీ నిశ్చయించుకోలేదు....వ్యవధి లేదుకూడా" అంది ఫ్లారీ దృష్టి తప్పించుకుంటూ.

"మీరీ ఊళ్లో ఉండటానికి వీల్లేదు" అంది ఫ్లారీ ఖచ్చితంగా. ఆమె ముఖంలో మునుపున్న నవ్వు లేదు.

హృదయంమీద సమ్మెటతో కొట్టినట్లైంది పద్మకు. ఎవ్వరు మాట్లాడటంలేదు. చివరికి పద్మ అంది "అంటే?"

ఫ్లారీ భర్త గబుక్కున అన్నాడు: "అంతా డ్రమాటిక్‌గా ఉండాలని ఆమె కోరిక. అంటే మై డియర్ మిసెస్ రాజ్, లక్నోలో ఒక బ్రాంచి పెట్టాలని నిశ్చయించాము. ప్రస్తుతం నాలుగువందలు జీతం. వెయ్యి దాకా పెరుగుతుంది....ఈలోగా మిస్టర్ రాజ్ తన సామర్థ్యంతో వృద్ధిచేస్తే ఇంకా పెరుగుతుంది... అదంతా మేము చూచుకుంటాము. రేపు రిజైన్ చేసి హైదరాబాదు ఇంటర్వ్యూకి రావాలి. అక్కడ వేస్తాము....అది నాచేతిలో ఉంది.....అందుకే ఇక్కడ ఉండటానికి వీల్లేదు అంటూంది. మహా అయితే మీకొక నెలరోజులుంటుందేమో టైం....ఇదంతా అతి రహస్యంగా జరగాలి. ఈ విషయం ఎవ్వరికి తెలియరాదు. మేము వచ్చామని ఎవ్వరికి చెప్పద్దు. అంతేనా, ఫ్లారీ?"

పద్మ, శేఖరం సంభ్రమాశ్చర్యంతో నోట మాట రాక మాన్పడి చూస్తూ ఉండిపోయారు.

ఫ్లారీ ముఖం వికసించిన పద్మంలా విప్పారి కళకళలాడుతూంది. కొంటెగా కవ్విస్తూ పద్మకేసి చూస్తూ అంది: "ఇప్పుడు నన్ను ఏమైనా అను, ఏ శిక్ష వేసినా సిద్ధంగా ఉన్నాను...."

పద్మ నయనాలు అశ్రుపూరితాలయ్యాయి. తదేకంగా ఫ్లారీకేసి చూస్తూంది. పెదిమలు సన్నగా కంపిస్తున్నాయి. ఆరాధిస్తున్నట్లు ఫ్లారీకేసి చూచింది. "ఫ్లారీ" అంటూ ఆమెను గట్టిగా కావలించుకుంది.

శేఖరం ఇదేం గమనించటంలేదు. ఈ హఠాత్సంఘటనకు తట్టుకుని, స్థిరపడి కళ్లెత్తి చూచేసరికి ఆర్థర్ చిరునవ్వుతో కూడిన ముఖం అగుపించింది.

"సర్.....ఈ ఉద్యోగానికి తగుదునా?" అన్నాడు నుదుటిపైని స్వేదబిందువులను తుడుచుకుంటూ.

అతను దిగ్గరగా, హాయిగా నవ్వేశాడు.

"తగకపోవటం అన్న ప్రశ్నలేదు. నువ్వు పద్మ భర్తవు. కాబట్టి దీనికి తగినవాడివే. నాదగ్గర కొన్ని పుస్తకాలున్నాయి. ఇస్తాను. చదువుకో. నీమీద మాకున్న గురి కొద్ది ఈ ఉద్యోగాన్నివ్వబోతున్నాను. నీ కర్తవ్యాన్ని పాలిస్తూ, నీ విధి నిర్వహిస్తూ సక్రమంగా నీ పని నువ్వు చేసుకొంటే దేనికి వెరవవలసిన అవసరమే లేదు.



దూరపు కొండల వైపు

చిత్రం—గరిమెళ్ల విశ్వనాథం (కలవన్నపేట)

## ఫోటోగ్రాఫర్లకు విజ్ఞప్తి

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురణార్థం పరిశీలనకు ఫోటోలు పంపేవారు ఈ దిగువ సూచించిన అంశాలు గమనించాలని కోరుతున్నాము.

1. ఫోటోప్రింట్లు మాత్రమే పంపాలి. నెగెటివులు పంపరాదు.

2. గ్లాసీ పేపరు ప్రింట్లు పంపడం మేలు.


3. సైజు: కనీస 2½ అం.×3½ అం. 10 అం.×12 అం. క మించరాదు.

4. ఫోటోలు 'ఎడిటర్' ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2' కు పంపవలసి ఉన్నది

5. ప్రచురణార్హం కాని ఫోటోలు తిరిగి పంపడానికి తగుమాత్రం తపాల బిళ్ళలు ఉన్న, చిరునామా కలిగిన కవరు జతపరచవలసి ఉన్నది.

6. ఈ విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం సాధ్యం కాదు.

ఫోటోగ్రాఫర్ల సహకారం సదా అర్థిస్తున్నాము.




# ఏం మనుష్యులు!

ఇప్పటినించీ తగు శ్రద్ధ వహిస్తే తగినంత సామర్థ్యం రాకపోదు......." అతను పైప్ వెలిగించుకున్నాడు.

"మీకు చాలా కృతజ్ఞతలు, సర్. చాలా థ్యాంక్స్." అతని కంఠం తడబడింది.

"ఫ్లారీ....గాలివాన వెలిసినట్లుంది హృదయంలో. కానీ...మమ్మల్ని ఇంతగా బాధపెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది? ఈ మూడుగంటలు మేమెంత కుమిలి పోయామో నువ్వు ఊహించలేవు, తెలుసా? ఈ కబురు ఈ విధంగా అందజేయ్యకపోయినట్లైతే ఆ మూడు గంటల వ్యథ తప్పిపోవును! ఇంత సస్పెన్స్ ఎందుకు? నువ్వు ఎప్పుడూ ఇంతే." ఫ్లారిని దువ్వుతూ అంది. ముఖంలో చిరుకోపం కానవచ్చింది.

ఫ్లారీ నవ్వింది. పద్మ చేతిని గట్టిగా పట్టుకుని మృదువుగా, లాలిస్తూ అంది: "కోపం వచ్చింది కదూ? అప్పటి ఫ్లారీ కాదనుకున్నావు కదూ? రేపు సాయంత్రం ఏడుగంటలు దాటాక రండి. అన్నీ చెబుతాను."

"ఇక వెళదామా......" అంది గబుక్కున లేచి భర్తవైపు చూచి.

"అప్పుడే! మొన్నోసారి ఇలాగే వెళ్ళావు." నిష్ఠూరంవేసింది పద్మ.

"సరేలే, అప్పుడే కోపం వస్తే ఎలా? ఏదో తీసుకురా మరి" అంది మళ్ళీ కూచుని.

పద్మ లెమొంజూస్ తీసుకు వచ్చింది. వాళ్ళు తాగాక వెళ్ళిపోయారు. కారులో వచ్చినట్లు లేరు. ఇద్దరు, రిక్షా పిలిపిస్తామన్నా వద్దని వెళ్ళిపోయారు.

వీళ్ళు అటు వెళ్ళగానే శేఖర్ పద్మను అక్కున చేర్చుకొన్నాడు. ఆ ప్రేమజీవులకు మాటలు కరువయ్యాయి.

"ఎంత పొరబడ్డాము! ఫ్లారీ ఏమీ మారలేదు. మా స్నేహం అలాగే నిలిచిపోయింది. అది పవిత్రమైంది. అందరిలాగానే అల్పబుద్ధి అనుకున్నాం. ఎంత పొరపాటు!" అని పద్మ పదేపదే అంది. శేఖర్‌కు ఆ క్షణంలో హృదయం నిర్మలమైంది. ఎప్పుడులేని శాంతి ఆవరించింది. పద్మను బాహుబంధంలో ఇముడ్చుకుని ఇంకా శాంతి పొందాడు.

ఆ మరుసటి రోజు సాయంత్రం వాళ్ళిద్దరు ఫ్లారీ ఇంటికివెళ్ళారు. ఆదంపతులు ఆ దరాభిమానాలతో ఆహ్వానించి తోటలోకి తీసుకు వెళ్ళారు. జంట జంటగా కొస్త దూరదూరంగా కూర్చున్నారు.

"నువ్వు చాల అందంగా ఉన్నావు, పద్మా" అంది పక్కలో ఉన్న గులాబీ పొదలోని ఒక పువ్వు కోసి పద్మ తలలో తురుముతూ.

"నీ భిక్ష. సంతోషం పరిపూర్ణత చెంది ముఖంలో ప్రతిఫలిస్తూంటే– మరీ అందంగా ఉన్నావంటే అది నీ చలవ" అంది నజంనేత్రాలు నక్షత్రాల్లా మెరుస్తూంటే.

"అంతలేని మాట అనబోకు. నాకు కోపం ఎక్కువ. అదీ త్వరగా వస్తుంది మనా! ఆయన ఇవ్వాళ ఆఫీసుకి వెళ్ళలేదా?"

"లేదు....ఫ్యాన్‌కి ఇచ్చి పంపారు."

"మంచి పని చేశారు. బాగా శాస్తి జరుగుతుందిలే. రేపు మీ ఆయన లక్నో బ్రాంచి మానేజరైతే వారి

ముఖాల్ని చూడాలని నా కోర్కె. కానీ వీలుండదు. ప్చ్."

"ఎవరికి శాస్తి.....ఏమైంది?"

"ఇది చెప్పటానికే రమ్మన్నాను, పద్మా. నిన్న టైం లేకపోయింది. రాత్రి ఒకరింట్లో భోజనానికెళ్లాములే. అందుకే ఎక్కువ సేపు కూర్చోలేదు. ఆరోజు పార్టీలో అందరు నీ విషయం చులకనగా మాట్లాడటం విని చాలా ఆశ్చర్యపోయాను. ఎదటివ్యక్తిలోని సామర్థ్యం గుర్తించి అభినందించవలసినంత సంస్కారం వీళ్లలో లోపించింది. ఎంతసూ వాళ్ల గొప్పలు చాటుకోవటమేగాని, మరొకర్ని గూర్చి బాగా చెప్పుకున్నట్లు వినలేదు నేను. పోనీ, అంతటితో ఊరుకుంటే పోయేదిగా. ఎదటి వాళ్లను హీనంగా చూడటం, ప్రతిమాటలో కించపరుస్తూ అవహేళన చెయ్యటం, వాళ్ల మనసు నొప్పించటం వీళ్ల హాబీ కాబోలు, పద్మా. ఆవేళ నీవు ఎంతో బాగా పాడావు. ఆతరవాత ఒకరిద్దర్ని అడిగాను నీ సంగీతంపై వారి అభిప్రాయాలు. నువ్వు చాలా బాగా పాడావన్నారు. ఇంకా కొంత సాధన అవసరమన్నారు. బాగా ప్రాక్టీసు చేస్తే పైకి రాగలవన్నారు. ఐతే విన్న వాళ్లంతా చెవులు మూసుకున్నారా? నీ గానాన్ని మెచ్చుకున్నవారు పైకి రాలేకపోయారెందుకని! నీకు ఏదైనా చిన్న వస్తువు ప్రజంట్ చేయలేకపోయారు. దేనికల్ల? ప్రతిమాటలో వాళ్లకన్నా అన్నింటిలో నీవెంత తగ్గుస్థితిలో ఉన్నావో గంటకొట్టినట్లు చెబుతున్నారు. 'ఆ క్లర్కు భార్య!' ఏం క్లర్కులకు భార్యలుండరా? వాళ్లు అందంగా ఉండకూడదా? వాళ్లకు బి. ఎ. పట్టా ఉండరాదా? ధారాళంగా ఇంగ్లీషు మాట్లాడకూడదా? చక్కని శ్రావ్యమైన కంఠం ఉండకూడదా? పేద వాళ్ళకు ఇవేవీ అవసరం లేదా? ధనవంతులకేనా ఈ లక్షణాలుండాలి? అవి వాళ్ల సొత్తయినట్లు, ఉండ కూడని స్థానంలో ఉన్నట్లు ఎందుకు భావించారు? ప్రతిదానిలోను నువ్వు వారికన్నా అధికురాలివే అని గ్రహించారు. అంతేకాదు. డైరెక్టర్ భార్యను ముద్దుగా పిలుస్తూ చనువుగా మాట్లాడేటంత స్నేహం ఉందని తెలియగానే వారు నీ విషయంలో ఇంకా కఠినంగా ప్రవర్తించారు. నా కెంతో అసహ్యం వేసింది. నాకు తెలుగు అసలు రాదనుకాబోలనుకున్నారు. బాగానే అర్థమౌతుందిగా! అంతా విన్నాను. ఎలాగైనా కసిదీర్చుకోవా లనిపించింది. వాళ్ల కళ్లు చల్లబడాలని ఆవేళ పార్టీలో నీ విషయం ఎత్తించుకోలేదు. నువ్వు శాస్త్రీయ సంగీతం పేరున చాలా తప్పులు పాడావట. చాల పేద రికంలో పుట్టావట! ఈ సంగతి ఆరోజు పార్టీకి రానివాళ్ల నోట విన్నాను. మిగతావారు ఏదో సర్ది చెబుతూంటే బలేనవ్వువచ్చింది. మీ ఆయన సరిగ్గా పనిచేయరుట. ఎప్పుడూ ఏదో ఒక అనారోగ్యంతో సెలవు పెడతాడట. 'పాపం, ఆవిడ కాపరానికి వచ్చి ఆరుమాసాలైనా ఎంతో యాతన పడుతూంది.' ఇదంతా వారికెందుకు? నీ విషయం అంతసేపు చర్చించవలసినంత అవసర మేముంది? ఈర్ష్య, పద్మా, ఈర్ష్య. అంతే. ఇక తనతో చెప్పిన విషయాలు విను ఈ పార్టీకి ముందు ఒక్కొక్కరి ఫైల్స్ చూస్తూ, కానిఫిడెన్షియల్ రిపోర్ట్సు చూస్తూంటే మీవారిని గూర్చి బాగా చెప్పాడుట. ఆతరవాత హఠాత్తుగా స్టేటు మార్చే శాడుట. కొన్ని తప్పులు చేస్తున్నట్లు, అనుభవం లేక చాలా నిదానంగా పనులు చేస్తున్నాడు, ఒక్క ఫైల్‌ను తయారు చేసి పెట్టటానికి కూడ ఒకరి సాయం కావాలనీ, అంతేకాదు—కొన్ని లెక్కల్లో తప్పులు కని పించాయనీ, ఆరోజే కనుక్కున్నాననీ చెప్పారుట. ఈ తప్పులు ముందు ఎందుకు కనబడలేదో ....ఇంటికి రాగానే చెప్పారు.....పోనీ, మన మంచికే. రిజైన్ చేయ మనండి. కొత్త బ్రాంచికి వేసుకోండి అని చెప్పాను.... వాళ్ల మనసులు చల్లబడుతూంటాయి. మన స్నేహం కూడా పనికి రాలేదని, వాళ్ల రిపోర్ట్సుమీద శేఖర్‌గారికి ఉద్యోగం పోయిందని ప్రచారిస్తూంటారు...ఇంకొ న్నెంటో కళ్లలో కారం జల్లినట్లు జుట్లు పీక్కుంటూరు... రాస్కెల్స్—ఏం మనుష్యులో, పచ్చగా ఉంటే చూడ ఓర్వలేరు....."

ఆమె గబుక్కున లపుజేసి పద్మకు మరి కాస్త దగ్గరగా జరిగింది. పద్మ ఆమె రెండు చేతులు గట్టిగా పట్టుకుంది. నెమ్మదిగా ఒకచెయ్యి విడిపించుకుని పద్మ ముఖాన్ని మృదువుగా పక్కకు తిప్పి చెవిలో అతి రహస్యంగా అంది: "పద్మా. .నాకు వాళ్లమీద కోసం ఇంత ఎందుకుందంటే......మరి. .మరి. నువ్వు మంచి దానివి కాదని ఆ ఆడవాళ్లంతా అన్నారు."

పద్మ గబుక్కున ఊపిరి పీల్చి ఏదో అనబోయింది. ఆమె పద్మను మాట్లాడనివ్వలేదు. "డర్టీ డాగ్స్. అక్కడే చెప్పు తీసుకోవాలనిపించింది....ఒక స్త్రీని నిందవునా పట్టేట్లు మాటవగల నీచులు. వినలేక పద్మ అలాంటిది కాదు అన్నాను.. .అంతా మంచిదేలే. ఇలా జరగకపోయి ఉంటే నిన్ను ఇలాగే వదిలి వెళ్లిపోయేదాన్నేమో! పద్మా, ఏడుస్తున్నావా. .ఛీ. ." అంటూ ఆప్యాయంగా కన్నీరు ఒత్తింది. ఉన్నట్టుండి ఫ్లారీ కళ్లు స్రవించాయి. గద్గదంతో అంది: "పద్మా, ఇదంతా నువ్వు పెట్టిన భిక్షకాదూ, మేమిద్దరం దంపతులం పద్యామంటే నీవల్లనే కదా?"

పద్మ తన సుకుమారమైన వేళ్లతో ఫ్లారీ పెదవులు మూసింది.

వాతావరణం ప్రశాంతంగా ఉంది. దశమిచంద్రుని శీతకిరణాలు అమృతాన్ని చిలికిస్తున్నాయి. గులాబిపూల సౌరభం పిల్లగాలిలో తేలిపోతూ ఆహ్లాదాన్ని కలిగిస్తూంది. అందరిహృదయాలు నిర్మలంగాఉన్నాయి. ఎవరికి వారు తమహృదయాల్లోనే ఎదటి వ్యక్తికి అంజలి ఘటించారు.

ఆ రాత్రి రాజశేఖర్ నిశ్చింతగా పడుకున్నాడు. అతని కిప్పుడు ఏ సమస్యలు లేవు. లోకం పచ్చగా ఆకర్షణీయంగా కనిపిస్తూంది.

అక్షో చేరేవరకు ఖర్చులకని ఫ్లారీ వెయ్యి రూపాయలుకూడా ఇచ్చింది. అప్పుగా తీసుకుంటానని పద్మ అంటే చాల కోపగించుకుందామె. ఎంత గొప్పదైన స్నేహం వీళ్లది! అనుకుంటూ పడుకున్నాడు నిద్ర పోయాడు.

పద్మకు నిద్ర కరువైంది. ఏవేవో జ్ఞాపకానికి వస్తున్నాయి. ఫ్లారీ ఉదాత్త గుణానికి కళ్లు పదేపదే చెమరుస్తున్నాయి. గతం స్మృతిపథంలో స్పష్టంగా మెదిలింది.

ఫ్లారీ, తను ఒకే స్కూల్లో చదువుకున్నారు. క్లాసులో అడుగు పెట్టిన ఫ్లారీని చూచి ఆశ్చర్యపోయింది. సాధారణంగా అందరు ఆంగ్లో ఇండియన్స్‌లా కాకుండా ఆమె ..... లంగా, జాకెట్ వేసు


## ఇంకా పొడుగు ఎదగండి



నూతన శాస్త్ర పద్ధతులతో, వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి, ఆరోగ్యవంతులు కండి. స్త్రీ, పురుషులకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి లేదు. వివరములు ఉచితం.

**TOTAL HEALTH**
**Azad Market (A.P.V.)**
**Delhi-6.**

పండిత
డి. గోపాలాచార్యులవారి

# జీవామృతం

ఆరోగ్యానికి బలానికి
అయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

**ఉచితము!** **ఉచితము!!**

# తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతి వహించిన '**డాగ్‌సాఫా**' ప్రత్యేక ఔషధము తెల్ల మచ్చలను సులభముగా పోగొట్టుటలో 1925 సం॥ నుండి ప్రఖ్యాతి వహించి యున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనము అప్పైన కొన్నిరోజులలోనే పూర్తిగా బాగుచేయు శక్తికలదు. ఉచితంగా ఒక పాకెట్ మందు ఇవ్వబడును. నకలును చూచి మోసపోకండి.

**BENGAL AYURVED BHAWAN**
**P.O. Katri Sarai (Gaya)**

# డాక్టర్ వృత్తి చేయండి!



ఇంటో కూర్చొని పోస్టల్ ట్యూషనుద్వారా ప్రభుత్వంచే పరిగణింపబడిన సంస్థనుంచి హోమియోపతిలో మూడు అత్యున్నతమైన డిగ్రీల, ఎం. డి. హెచ్., ... హోమియో గోల్డు మెడలిస్టు ... డబ్బు గడించండి. ఉచితప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

**IMPERIAL HOMEOPATHIC COLLEGE**
**(APW), Jammu Tawi-12.**

# ఏం మనుష్యులు!

కుని రెండు జడలు అల్లుకుంది. ఆమె తల్లి అత్యంత రూపవతి. తను ఒకసారి చూచింది కూడా. తండ్రి చండశాసనుడు. హార్బర్‌లో పని చేసేవారు. వాళ్ల స్నేహం కలిసిన రెండో సంవత్సరంలో ఫ్లారీ తల్లి పోయిండి. ఎదుగుతున్న పిల్లను ఇంట్లో ఉంచటం భద్రంకాదని బోర్డింగ్‌లో వేశారు. ఫ్లారీ తండ్రి ఇండియన్. అందుకని కాబోలు కూతుర్ని ఇలా పెంచాడు! పద్మ ఫ్లారీకి ఇంటినించి ఏమేమో తీసుకు వెళ్ళేది. ఏ పంహారం చేసుకున్నా దాన్ని తప్పక ఫ్లారీ కోసం డబ్బాలో పెట్టుకునేది. అప్పుడప్పుడు తన ఇంటికి కూడా తీసుకొని వెళ్ళేది. పద్మకు ఒక అన్నయ్య



కలువల రేడు ఫోటో— ప్రభాకర్ మహాదిక్ (బొంబాయి.28)

ఉండేవాడు. అతడు పద్మకన్నా చాలా పెద్దవాడు. పద్మకు తండ్రిలేనందువల్ల అన్నయ్యే పిల్లను చూచు కునేవాడు. పద్మతల్లి చిన్న స్కూల్లో సంగీతం టీచ రుగా పని చేసేది. వీళ్ళ హైస్కూల్లో ఉండగా అన్నకు పై ఊరు బదిలీ అయింది. అమ్మకు ఆరోగ్యం సరిలేక పని మానేసింది. పద్మను హాస్టల్లో పెట్టి ఆమె కొడుకుతో వెళ్లిపోయింది. తల్లిదగ్గర సంగీతం మొదలుపెట్టిన పద్మ బడిలో కూడా నేర్చుకోవటం మొదలుపెట్టింది. హైస్కూలు పూర్తి చేశాక కాలేజీలో చేరారు. వారి స్నేహం దినదినాభివృద్ధి పొంది పరిపక్వం చెందింది. శరీరాలు వేరు, మనసొకటిలా ప్రవర్తించే వారు. ఏ విషయంలో కూడా ఎప్పుడు వారికి భేదాలు కలగలేదు.

బి.ఎ.జూనియర్‌లో ఉన్నారు. అన్నకు పెళ్లికావటంతో తల్లి తిరిగి మెడ్రాస్ వచ్చింది. కాలేజీకి దగ్గరగా చిన్న ఇల్లు అద్దెకు తీసుకుంది. పద్మ హాస్టల్ వదిలి వెళ్లింది. వాళ్లిద్దరు రోజు చూచుకొంటున్నా ఆ కొన్ని గంటల ఎడబాటు సహించరానిదిగా ఉంది.

ఇలా ఉండగా ఒక నాటి రాత్రి దాదాపు పదకొండు గంటలకు అమ్మ ఇంటికి ఎవరో వచ్చారు. అంతరాత్రి వేళ ఎవరో, అని గాభరాపడి "ఎవరది?" అని ప్రశ్నించింది. "నేను, ఫ్లారీని." పద్మ ఒక్క పరుగున తలుపు గడియ తీసింది. ఎదురుగా ఫ్లారీ, ఆమె పక్కన అందమైన యువకుడు. పద్మ, ఆమె తల్లి నిర్ఘాంత పోయారు. వాళ్లిద్దరు లోపలికి వచ్చాక పద్మ తలుపు వేసింది. ఇద్దరు బెదిరిపోయినట్లు చూచుకుంటున్నారు. చివరికి ఆ అబ్బాయి అమ్మతో అన్నాడు:

"నా పేరు ఆనందరావు. ఇక్కడే ఉంటాము. ఫ్లారీ మా మామగారి కూతురు. కానీ మా ఇద్దరికి పెళ్లి ఆలోచన మా అమ్మకుగాని మరెవ్వరికి గాని లేదు, మాకుతప్ప. ఇక్కడ ప్రెసిడెన్సీకాలేజీలో ఎమ్. ఎ. చేస్తున్నాను. నాకొక మరదలు ఉందని తెలుసు. ఫ్లారీని చూచిన మరుక్షణంలోనే ఆమెను ప్రేమించాను. నెలరోజులుగా ఎక్కడో ఒక దగ్గిర కలుసుకుంటున్నాము. ఈ వేళ మా కాలేజీలో ఉత్సవం ఉంది. అంతా అయిపోయి వచ్చేసరికి పదకొండు గంటలైంది. త్వరగా వస్తాంగదా, అని లేట్ పర్మిషన్ తీసుకోలేదు. అంతా నా తప్పే....వద్దనే కొద్ది తీసుకొనివెళ్లాను. ఈ అర్ధ రాత్రి వెళ్లి గేట్ తీయిస్తే ఎంత రభస అవుతుందో! ఈ సంగతి తెలిస్తే మామయ్య ఫ్లారీని నిలువునా కోసేస్తాడు. మా అమ్మ నస్నేం చేస్తుందో తెలీదు. అందుకే మీ సాయంకోసం వచ్చాము."

అమ్మకు ఫ్లారీ రెండో కూతురు. తల్లిలేని పిల్లను ఎంతో ప్రేమగా చూచుకునేది. ఫ్లారీకి బుర్ర పని చెయ్యటం మానేసింది. తల వంచుకుని కూర్చుంది. అమ్మ రహస్యంగా ఏదో అడిగింది. ఫ్లారీ చటుక్కున ఆమె భుజంమీద వాలి, "లేదు, లేదు—ఏమీ జరగ లేదు" అంది. ఆమె హాయిగా నిట్టూర్చింది.

"బాబూ, నువ్వెళ్లు. నేను చూచుకుంటాను. ఇంకో సారి ఇలా జరగరాదు. జాగ్రత్త...."

"వెళతాను గానీ ఒక్కమాట. ఎల్లుండి ఆదివారం రిజిస్టర్ మేరేజీ చేసుకోవాలనుకున్నాం... మీరుంటే.."

ఆమె తటపటాయించి "తరవాత చూచుకొందాం" అని పంపేసింది. అతను బయటికి వెళ్లగానే పద్మ, ఆమె తల్లి తయారై ఫ్లారీతో వెళ్లి హాస్టల్ దగ్గిర టాక్సీ దిగారు. అమ్మ గేట్ కీపర్‌ను కేకేస్తోంది. పద్మ, ఫ్లారీ కూడ కేకవేస్తూనే ఉన్నారు. హాస్టల్ టవర్ గడియారం పదకొండున్నర దాటింది!

గేట్‌కీపర్ ఏదో అనుకుంటూ తలుపు తీశాడు. గేట్‌కు దగ్గర ఉన్న గదులలో ఎవరో లేచినట్లు అలికిడి, లైట్లు వెలగడము చూచారు.

"లేట్ పర్మిషన్ ఇచ్చినట్లు అమ్మగారు నాతో చెప్పలేదమ్మా" అంటూ తాళం తెరిచాడు.

"ఇంత ఆలస్యమౌతుందనుకోలేదు... ఫ్లారీ, భద్రంగా వెళ్లమ్మా, తెల్లవారగానే చెప్పు హోటల్లో ఏదో తింటే వాంతి అయిందనీ, నేను డాక్టర్ దగ్గిరకి తీసుకువెళ్లాననీ, అందుకని ఆలస్యమైందనీను. ఫరవా లేదు. ఇక మేము వెడతాను. రేపంతా కాస్త పథ్యం చెయ్యి."

వాళ్లు తిరిగి ఇంటికి వచ్చారు. అతను వెళ్ల లేదు. టాక్సీకి డబ్బులిచ్చి లోపలికివచ్చి కూర్చున్నాడు. అతని ముఖంలోని కృతజ్ఞతాభావాన్ని చూచి ఆశ్చర్య పోయింది పద్మ. తన తల్లి ఎంత తెలివిగా ప్రవర్తించిందో గ్రహింపుకు వచ్చేసరికి తాను కూడా తల్లిని గట్టిగా కావిలించుకుని కృతజ్ఞత తెల్పాలన్నంత ఆవేశం పొందింది.

కాను, మరి. పదకొండు దాటిన తరవాత ఫ్లారీ ఒక పురుషుడితో ఒంటరిగా టాక్సీలో వస్తే, గేట్ మన్ తలుపు తెరిస్తే ఆ గొడవకు మేలుకొన్న హాస్టల్ విద్యార్థినులు 'ఎవరు? ఇంతరాత్రి వచ్చారెందుకని? ఫ్లారీ ఒకతనితో వచ్చిందా? ఎక్కడికి వెళ్లింది?' అన్న ఉత్సుకతతో ఏవేవో ఊహించుకుని చిలవలు పలవలు తొడిగి రహస్యంగా ఒకరితో ఒకరు చర్చించుకొంటున్న

ట్లుండగానే, ఆ కబురు కాస్తా చల్లగా వార్డెన్ చెవిని పడిందంటే, ఆమె తండ్రిగారి కందజేస్తే, ఆతను ఉగ్రనృసింహావతారుడై ఫ్లారీని ఏమైనా చెయ్యవచ్చు. అంతే కాదు. స్వతః స్వల్పమైన నిరాదరణనుగానీ, కఠినమైన మాటగానీ, మనోవేదనగానీ భరించలేని ఫ్లారీ తనను గూర్చి అందరు ఏవేవో అనుకుంటూంటే తట్టుకో గలదా? ఇలాంటి రహస్యాలు ఆట్టేకాలం దాగవుకూడా. అమ్మ ఎంత చాకచక్యం చూపింది! ఈ దెబ్బతో ఎవ్వరికి ఏ అనుమానం రాదు.

"ఫ్లారీ జాగ్రత్తగా వెళ్లింది కదా? మీ మేలును జన్మలో మరిచిపోను. మీకు సర్వదా కృతజ్ఞుడిని." ఆతను చేతులెత్తి నమస్కరించాడు.

"ఈ బాధ పడలేము. సంఘం గీచిన గిరి దాటలేము... దానికి ఒకటే మార్గం. మేము భార్యాభర్తలం కావటమే. అంతవరకే మానసికంగా మాలో మేము ఒకరి కొకరం బంధించబడినవారము. దొంగచాటుగా కలిసి మాట్లాడుకోవటం తప్పుకాదు అన్న భావన దృఢం కావాలి. అప్పుడే మాకు శాంతి ఉంటుంది. ముఖ్యంగా ఫ్లారీలాంటి సుకుమారికి అంత విశ్వాసం ఎంతో అవసరం. మీ గురించి చెప్పింది. మీరు మాకీ సహాయం చెయ్యాలి."

ఉద్రేకంలో పురుషులు తెలివిగా మాట్లాడరు. అందులోను ప్రేమలో పడ్డ వాళ్లకు మిగతా ప్రపంచం కానరాదు. ఇతని మాటలను నమ్మటమా? కూడదా? ఏం చెయ్యాలి? ఇతను పెళ్లాడి ఆ తరవాత మోసం చేస్తే? ఫ్లారీ చక్కని పిల్ల. బోలెడంత ఆస్తి ఉంది. చిటికెలో మాయంచేసి పారిపోతే? దొంగకు తేలుకుట్టినట్లు నోరు మూసుకుని కూర్చోవాలి. ఆమె మీమాంసలో పడి వెంటనే జవాబివ్వలేదు.

"ఫ్లారీతో మాట్లాడి ఆ తరవాత ఏదైనా చేస్తాను. చాలా రాత్రి అయింది. ఇక్కడే పడుకో, బాబూ" అని ఆమె మంచం వేసింది. తల్లీ కూతుళ్లు రెండో గదిలో పడుకున్నారు. తెలతెలవారుతూండగానే ఆతను వెళ్లిపోయాడు.

మరుసటి రోజు ఆత్రంగా వెళ్లింది. ఫ్లారీ ముఖం పాలిపోయి ఉంది. దైన్యాన్ని అంతా కళ్లలో కూడగట్టి పద్మకేసి చూసింది. వారిద్దరికీ ఏకాంతం లభించలేదు. విసుక్కుంది పద్మ. అందరు కాలేజీకి వెళ్లాక ఫస్ట్ పీరియడ్ ఓ అయిదు నిమిషాలు ఆలస్యమైనా ఫరవాలేదనుకుని ఫ్లారీ గదికి వెళ్లింది.

"వార్డెన్ ఏమంది?"

"ఏమీ అనలేదు. నువ్వు, మీ అమ్మగారు కూడా ఉన్నారని ఏమీ అనలేదుకానీ చిల్లర తిళ్లు తినకని బాగా కేకలేశారు. కడుపు సర్దుకోవటానికి అదిగో మందు కూడా తెప్పించారు. ఇంకా నయం, స్టమక్ పరీక్షకు పంపలేదు."

"నీ ముఖం చూసి ఎంత గాభరా పడ్డానో!" అంది పద్మ హాయిగా నిట్టూర్చి.

"హమ్మయ్య" అని హాయిగా నిశ్వసించింది. ఆ క్షణంలో ఫ్లారీముఖంలోని నైర్మల్యాన్ని, తృప్తిని చూసి పద్మ విస్తుపోయింది. ఆమెలోని ఇంత తృప్తిని, ప్రశాంతతను, ఆ కళ్లలోని ధైర్యాన్ని చూసి పద్మ అనుకుంది, 'వీళ్లిద్దరు గాఢంగా ప్రేమించుకున్నారు' అని.

ఆ ఆదివారం ఫ్లారీకి పెళ్లి అయింది. పద్మ, వాళ్ల అమ్మ వెళ్లారు. ఆమె వారిద్దర్నీ ఎన్నో విధాలుగా హెచ్చరించింది. అప్పటినుండి అతను పద్మ అన్నగారిలా చుట్టుపక్కల వాళ్లకు పరిచయం చెయ్యబడ్డాడు.

ఫ్లారీ భర్తను పద్మ ఇంట్లోనే అప్పుడప్పుడు కలుస్తూండేది. చుట్టుపక్కల వాళ్లకు అనుమానం దృఢంకాకముందే పద్మ తిరిగి హాస్టల్లో ప్రవేశించింది. అన్నగారికి జబ్బుగా ఉందని ఉత్తరం వస్తే తలుపు తాళం వేసి వెళ్లిపోయింది తల్లి.

పద్మ కజిన్ బ్రదర్‌గా అతను హాస్టల్‌కు వచ్చేవాడు. ఎంతోసేపు పద్మ ఏదో కబుర్లు చెబుతూ కూర్చునేది. గదిలో ఎవ్వరు లేనప్పుడు తా మిద్దరే ఉన్నప్పుడు ఫ్లారీ ఏమీ ఎరగనట్లు వచ్చేది. కాని తృప్తిగా మనస్సుదీరా హృదయాలు విప్పుకుని పలకరించకముందే వెళ్లిపోవలసి వచ్చేది.

రెండు మూడుసార్లు పద్మ తెలిసినా కూడా ఏ షాపింగ్ అనో, బీచ్ అనో వెళ్లిపోయేది. స్నేహితురాలి అన్నగారిని సత్కరించటం మిగతా వారికి మామూలే. అలాంటి ఆ కొద్ది క్షణాలే వారికి విలువ లేనివి.

కత్తిమీద సాము చేసినట్లు ముగ్గురు ఆ సంవత్సరం గడిపారు. ఆ సంవత్సరం అతను సానయి ట్రెయినింగ్‌కు ఢిల్లీ వెళ్లిపోయాడు. దానితో అందరు కాస్త ఊపిరి పీల్చగలిగారు.

బి. ఎ. పరీక్షలైపోయాయి. అతను ఫ్లారీని తీసుకొని వెళ్లటానికి వచ్చాడు. ప్రథమంగా వాళ్లు భార్యాభర్తల్లా లోకంలో అడుగు పెట్టారు. ఎవరినయినా ఎదిరించగలరు. అతనికి భార్యను పోషించగలిగే శక్తి ఉంది.

ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో అందరు దిగిపోయాక పద్మ సామాను చూస్తూ ఒంటరిగా ఫ్లాట్‌ఫారంమీద నించుంది. ఫ్లారీ గబుక్కున కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కింది. అతను మెల్లిగా తలుపు వేశాడు. పద్మ నవ్వుకుంది.

రెండు మూడు నిమిషాలకు ఇద్దరు దిగారు. ఫ్లారీ కళ్లు చెమ్మగిలి ఉన్నాయి. కానీ, ఆ ముఖంలో గర్వం, జయించామన్న అహంకారం, సంతోషం మిళితమై వింత శోభ చేకూరుస్తున్నాయి.

"పద్మా, చెల్లీ, నీకు ఋణస్థులం. ఇదంతా మీ ఇద్దరి భిక్ష" అని పద్మ రెండు చేతులు పట్టుకుని ఆరాధన పూర్వకంగా చూశాడు.

ఆ తరవాత ఫ్లారీ తండ్రికి ఇద్దరు వెళ్లి కనపడి చెప్పటంతో ఆయన చేసేదేమీ కనపడక మౌనంగా

ఎవరో అనుకుంది. పరీక్షలైపోగానే పద్మ అన్నగారి ఊరు వెళ్లిపోయింది. ఫ్లారీ భర్తతోపాటు ఇంగ్లండ్ వెళ్లింది. ఒకటి రెండు ఉత్తరాల అనంతరం వారిద్దరి మధ్య ఉత్తరాలు నడవలేదు.

ఫ్లారీ తిరిగి వచ్చాక వాకబు చేసింది. వాళ్ల అన్నగారికి వ్రాసి కనుక్కుంది. తల్లి చనిపోయినట్లు, పద్మకు శేఖరంతో పెళ్లి అయి గుంటూరులో ఉంటున్నట్లు వ్రాశాడు.

ఫ్లారీకి, ఆమె భర్తకు ఒకే ఆలోచన తట్టింది. కానీ, 'ఇంతమందిలో అతన్ని ఎలా పైకితేవాలా?' అని సత



ఎడముఖం పెడముఖం
చిత్రం—రవం (విజయవాడ-3)

మత మయ్యారు. కానీ, వారి ఆలోచనను ఆచరణలో పెట్టటానికి ఇంతమందిలోని ఈర్ష్య, అహంకారం మార్గం తెరిచాయి.

పద్మ అర్ధరాత్రివరకు ఆలోచిస్తూ పడుకుంది. ఇదంతా భర్త తో చెప్పాలా? అంతరాత్మ ఘోషించింది.